RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక | ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 బుధవారం 14 ఆగస్టు 2024

Digital Edition




## "మంచే మనకు శ్రీరామ రక్ష"



**మన సాక్షి గొంతుక డెస్క్**

వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ

ఎంతో ఆర్థిక సంక్షోభం ఉన్నా మన ప్రభుత్వం సాకులు చూపలేదు. మాట తప్పకుండా మేనిఫెస్టోనే అమలు చేశాం. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్లా భావించాం. ఎన్నికల్లో ఇచ్చిన మాటకోసం కట్టుబడి పనిచేశాం. ప్రతి ఇంటికీ మించి చేశాం. చేసిన మంచి ఎక్కడికీ పోదు. వచ్చే ఎన్నికలు వచ్చేసరికి ఈ మంచే మనకు శ్రీరామ రక్ష" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలు ప్రజల ఆగ్రహానికి దారితీస్తాయి. జగన్ పలావు ఇచ్చాడు బాగానే చూసుకున్నాడని ప్రజలు అంటున్నారు. చంద్రబాబు బిర్యానీ పెడతానని మోసం చేస్తున్నాడని ప్రజలు అనుకుంటున్నారు. పలావు లేదు.. బిర్యానీ లేదు ఇప్పుడు. ప్రజలు పస్తులుండాల్సిన పరిస్థితి." అని వైఎస్ జగన్ చెప్పారు. "జగనే ఉండి ఉంటే.. రైతు భరోసా అందేది. స్కూళ్లకు వెళ్తున్న ప్రతి పిల్లాడీ తల్లులకు అమ్మ ఒడి అందేది. సున్నావడ్డీ కూడా వచ్చి ఉండేది. విద్యాదీవెన కింద ఫీజురియింబర్స్ మెంట్, వసతి దీవెన వచ్చేది. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా వచ్చి ఉండేది. చేనేతలకు నేతన్న నేస్తం కూడా ఈసరికే పడి ఉండేది. ఆగస్టు నెలాఖరు లోపల ప్రతి ఏటా ఇవి మనం ఇచ్చాం. సహజంగానే పథకాలు అమలు జరిగింది. ఇప్పుడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం లేకపోవడతో ఇవేమీ రావడంలేదు.

## ఎమ్మెల్యే దానం నాగేందర్ పై కేసు నమోదు

**మన సాక్షి గొంతుక డెస్క్**



జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్-52లోని నందగిరిహిల్స్ హుడా లేఅవుట్లో ప్రభుత్వ స్థలం చుట్టూ నిర్మించిన ప్రహరీగోడను పక్కనే ఉన్న గురుబ్రహ్మనగర్ బస్తీవాసులు దౌర్జన్యంగా కూల్చివేయడం జరిగిందని, ఇందుకు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రోత్సాహం ఉందని, ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందిగా హైడ్రా ఎన్ఫోర్స్మెంట్ ఇన్చార్జి వి.పాపయ్య ఇచ్చన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు దానం నాగేందర్పై కేసు నమోదు చేశారు. నందగిరిహిల్స్ లేఅవుట్లో 850 గజాల జీహెచ్ఎంసీ ఓపెన్ స్పేస్ ఉందని, ఇది ప్రభుత్వానికి చెందినదని, దీనిని కాపాడే యత్నంలో భాగంగా చుట్టూ ప్రహరీ నిర్మించడం జరిగిందన్నారు. ఈ నెల 10వ తేదీన ఉదయం గురుబ్రహ్మనగర్ బస్తీవాసులు ఇక్కడికి వచ్చి జీహెచ్ఎంసీ స్థలం చుట్టూ నిర్మించిన ప్రహరీని కూల్చివేశారన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఘటనా స్థలంలోనే ఉండి బస్తీవాసులను ప్రోత్సహించారని, బస్తీ నేతలు గోపాల్నాయక్, రాంచందర్లను ప్రోత్స హించి ఈ, కూల్చివేతకు చేపట్టినట్లు తెలిపారు. ఈ కూల్చివేతల వల్ల రూ.10 లక్షల ఆస్తి నష్టం జరిగిందని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పాపయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే దానం, గురుబ్రహ్మనగర్ బస్తీ నేతలు గోపాల్నాయక్, 189 (3), 329 (3), 324 (4),190, సెక్షన్ 3 ఆఫ్ పీడీపీపీ యాక్ట్ కింద కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## తెలంగాణ ఉద్యోగులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ స్థానికత కలిగిన ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి కేటాయించిన 122 మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులను తెలంగాణ పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

తెలంగాణ ప్రభుత్వం, ఉద్యోగుల అభ్యర్థనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ రీలీవ్ చేసిన ఉద్యోగులు తమ కేడర్ చివరి ర్యాంక్లోనే విధుల్లో చేరతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## సీఎం రేవంత్ రెడ్డి వైరా బహిరంగ సభ విజయవంతం చేయాలి

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి వైరా బహిరంగ సభ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ... గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్టు రూపకల్పన చేశామన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. "నా జీవిత కోరిక సీతారామతో తీరింది" అని అన్నారు. దక్షిణ అయోధ్యకు రైల్వేలైన్ రాబోతుందని.. త్వరలో కొత్తగూడెం విమానాశ్రయం రాబోతుందని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే భద్రాచలం అభివృద్ధి పూర్తి స్థాయిలో చేస్తామన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లులేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) ఫలాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం గురించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి లేఖ రాశారు. గ్రామీణ భారతదేశంలోని ప్రతి ఒక్కరి సొంతింటి కలను సాకారం చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ పథకాన్ని 2016 లో ప్రారంభించిందన్నారు. పథకం ప్రారంభ సమయంలో గ్రామీణ భారతదేశంలోని సొంతిల్లు లేని పేద కుటుంబాలకు ఆయా రాష్ట్రప్రభుత్వాల సహకారంతో మార్చి, 2024 నాటికి 2.95 కోట్ల పక్కా ఇళ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు కిషన్ రెడ్డి. మొదటి విడత గడువు ముగిసిన ఈ పథకాన్ని కొనసాగిస్తూ రెండవ విడతలో భాగంగా ఏప్రిల్, 2024 నుండి మార్చి, 2029 మధ్య కాలంలో మరో 2 కోట్ల పక్కా ఇళ్లను సొంతిల్లు అవసరమున్న గ్రామీణ ప్రాంత పేద కుటుంబాలకు నిర్మించి ఇవ్వాలని తద్వారా కనీసం 10 కోట్ల మందికి లబ్ధిని చేకూర్చాలని 09.08.2024 న జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారన్నారు.

## సమస్యల వలయం గా ఐటిఐ, గురుకులలు

**మాజీ మంత్రి హరీష్ రావు**

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాష్ట్రంలోని ఐటీఐ కాలేజీలు, గురుకులాల్లో కనీస వసతులు లేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. పెద్దపల్లి, సంగారెడ్డి, అదిలాబాద్.. ఇలా రాష్ట్రంలో ఎక్కడి ఐటీఐల పరిస్థితి చూసినా అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. పారిశుధ్య నిర్వహణ లేక, టాయిలెట్స్ లేక, అవసరమైన సిబ్బంది లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారన్నారని హరీష్ రావు తెలిపారు. లైబ్రరీలో కంప్యూటర్లు, ఇతర మెషీన్లు పనిచేయడం లేదన్నారు. దీంతో విద్యార్థులు ప్రాక్టికల్స్ చేయలేకపోతున్నారన్నారు. కొన్ని చోట్ల ఐటిఐ తరగతుల్లోకి వాన నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక గురుకులాల పరిస్థితి నానాటికీ దిగజారుతోందని హరీష్ రావు అన్నారు.

## రుణమాఫీ కాని వారి కోసం నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్

**మన సాక్షి గొంతుక డెస్క్**



అర్హులై ఉండి, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారి కోసం నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారందరి రుణాలను మాఫీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారందరికీ తెల్ల రేషన్కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. రుణమాఫీ, రైతుభరోసా తదితరాలపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన విమర్శలను ఆయన ఖండించారు. "హరీశ్రరావు ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు సాంకేతిక కారణాలు చూపి 3 లక్షల మంది రైతులకు పంట రుణాలు మాఫీ చేయలేదు. మీ ప్రభుత్వ హయాంలో పంటల బీమా లేక. పరిహారం అందక చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు పెట్టిన కాల్సెంటర్లు అప్పుడు పెడితే రైతులకు మేలు జరిగేది. అప్పుడేమో కలెక్షన్ సెంటర్లు పెట్టారు. మీ ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సులను ఆర్డర్ చేస్తే ఇప్పుడు మేము రిబ్బన్ కట్ చేస్తున్నామా? అదే నిజమైతే ఆ క్రెడిట్ మీకే ఇస్తాం. మీ హయాంలో ఒక్క బస్సునైనా కొనుగోలు చేశారా? మీరు తెచ్చిన రూ.6 లక్షల కోట్ల అప్పులకు వడ్డీ ఎవరు చెల్లిస్తున్నారు? అది కూడా మీరే చెల్లించండి. ఆ క్రెడిట్ కూడా మీరే తీసుకోండి" హరీశ్ రావుపై పొన్నం మండిపడ్డారు.

## ఏసీబీకి చిక్కిన రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్

**మన సాక్షి గొంతుక డెస్క్**



రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) భూపాల్ రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతో పాటు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్రెడ్డి కూడా పట్టుబడ్డారు. రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) భూపాల్రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతో పాటు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్రెడ్డి కూడా పట్టుబడ్డారు. ధరణి పోర్టల్లో నిషేధిత జాబితా నుంచి భూమి తొలగింపునకు జాయింట్ కలెక్టర్ రూ.8 లక్షల లంచం డిమాండ్ చేశారు. డబ్బును సీనియర్ అసిస్టెంట్ ద్వారా జేసీ తీసుకున్నారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు దాడి చేసి జేసీ, సీనియర్ అసిస్టెంట్ను పట్టుకున్నారు. మరోవైపు నాగోల్లోని జేసీ భూపాల్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. ఇంటిలో రూ.16లక్షల నగదు, కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నారు

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి
# బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

మన సాక్షి గొంతుగా న్యూస్ ప్రతినిధి కాప్రా



మల్లాపూర్ డివిజన్ కి చెందిన మచ్చ శ్రీనివాస్ కుమార్తె మచ్చ తన్మయి కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ %వాదీ% నగర్ లో ఎంబీబీఎస్ 3 వ సంవత్సరం చదువుతుంది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో %దీా=% చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60,000/- రూపాయల చెక్కును %ణతీ ాూా ఞశీ చీుఞ్తుతీ% లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిపై సిపిఎం జిల్లా ప్రతినిధి బృందంతో చర్చించిన పల్లా

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వరంగల్ నగరం నుండి జనగామ నియోజకవర్గం వరకు కూడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అర్బన్ డెవలప్మెంట్ లో భాగంగా జనగామ మండలంలోని పలు గ్రామాలను కలుపుతు కుడా రూపొందించిన రూట్ మ్యాప్ ను మరియు కూడా లో ఇంకొన్ని గ్రామాలను కలపాల్సిన ఆవశ్యకత దానివల్ల జరుగు ప్రయోజనాలను డెవలప్మెంట్ అంశాలను జనగామ పట్టణ అభివృద్ధికి సంబంధించిన అంశాలను సిపిఎం ప్రతినిధి బృందంతో ఎమ్మెల్యే పల్లా చర్చించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఏసమయంలోనైనా ప్రజా సమస్యల నియోజకవర్గ సమస్యల కోసం తనను సంప్రదించవచ్చని తన శాయశక్తుల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్ని పక్షాల భాగస్వామ్యంతో జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు,సాంబరాజు యాదగిరి,ఇర్రి అహల్య,సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి,జోగు ప్రకాష్,సుంచు విజేందర్,భూక్యా చందు నాయక్ తదితరులు ఉన్నారు.

## బుర్రి వెంకటయ్య మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:



మండలంలోని పెంబర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్రి వెంకటయ్య గారు పరమపదించగా పెంబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంద్రు సిద్ధులు వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పరామర్శించిన వారిలో పెంబర్తి గ్రామ మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్,అంబాల శ్రీనివాస్ గౌడ్,గొలుసుల దుర్గేశ్,గోదల వంశీధర్ రెడ్డి,సంకటి యాదగిరి,హనుమంతరావు,ఆత్మకూరు స్వామి,గోనెల సమ్మయ్య,బంద్రు సత్తయ్య,గ్రామ యూత్ అధ్యక్షులు భాను,బుర్రి మహేందర్,గొలుసుల దుర్గాచలం, ఎండి ఇబ్రహీం,రేపాల కోటేశ్వర్, బండ ప్రభాకర్,బుర్రి ఎల్లయ్య,నరసింహులు,మేకల గిరి,జూకంటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు,ఆట వస్తువులు,భోజనం ప్లేట్స్, గ్లాసులు పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:



మండలంలోని చౌడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనిత క్లబ్,వాసవి క్లబ్,మరియు అమెరికా వాస్తవ్యులు దుదుక కరుణ శ్యామ్,శైలజ దివాకర్,రజిని ఆశిష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దాదాపు 60 వేల రూపాయల విలువైన క్రీడా దుస్తులు,ఆట వస్తువులు,భోజనం ప్లేట్లు మరియు గ్లాసులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ వరూధిని మాట్లాడుతూ విద్యార్థులు సామాగ్రిని ఉపయోగించుకొని చదువుకొని గ్రామానికి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి ముందు ముందు సమాజంలో సేవా భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి అనుజ,వాసవి క్లబ్ అధ్యక్షులు పడకంటి రవీందర్,ఎపిసి డాక్టర్ గంజిశెట్టి ప్రమోద్ కుమార్ మరియు ఉపాధ్యక్షులు బెజుగం బిక్షపతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాడి పెల్లి రమేష్ బాబు మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేవైయం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:



స్థానిక మండల కేంద్రంలో బీజేవైయం మండల అధ్యక్షులు బొల్లం అవినాష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మరియు బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హర్ ఘర్ తీరంగా యాత్ర లోభాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమ పిలుపులో భాగంగా నర్మెట్ట హైస్కూల్ నుండి చౌరస్తా వరకు కళాశాల విద్యార్థిని,విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మండల అధ్యక్షులు దారవత్ రాజు నాయక్ హాజరయ్యారు.ఈ యొక్క ర్యాలీలో పార్టీ నాయకులు, యువకులు జాతీయ జెండా చేత పట్టి దారి పొడవునా భారత్ మాతాకీ జై నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దరావత్ రాజు,బొల్లం అవినాష్ మాట్లాడుతూ భారత దేశంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం అంటే ఎంతో మంది స్వతంత్ర సమరయోధుల పోరాటలతో మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు.అదే విదంగా ప్రతి భారత పౌరుడు తమ ఇంటి పై గౌరవంగా జెండా ఎగరవేయలన్నారు.ప్రధాన చౌరస్తా లో ఉన్న అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి సొక్కమ్ అనిల్,బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆంజనేయులు,బిజేవైయం జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు రాజు,కార్యదర్శి సిద్ధులు,దళిత మోర్చ అధ్యక్షులు కొమురెల్లి,ఓబీసీ మోర్చా అధ్యక్షులు యాదగిరి,సోషల్ మీడియా కన్వీనర్ మోహన్ భాషా,మండల నాయకులు మురళి, బిజేవైయం నాయకులు,బూత్ అధ్యక్షులు రాజు,ప్రభాకర్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు..

ప్రతాపన్న యువ సైన్యం నాగరాజు ఆధ్వర్యంలో గణేష్ గుప్తాకు ఘన సన్మానం
మన సాక్షి గొంతుక /ఆగస్టు 13/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతాపన్న యువసేన నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో షాద్నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగనమోని సత్తయ్య, సమ్మెట జైపాల్, యాదిరెడ్డి, భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, రాజు, శివ, వంశీ తదితరులు శంషాబాద్ లోని గణేష్ గుప్తా నివాసంలో ఆయనను కలుసుకుని శాలువా గజమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ముందు మరెన్నో జరుపుకోవాలని మరి నీ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలతో యువతకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు..పాల్గొన్న
## శంషాబాద్ సిపిఐ రంగా రెడ్డి జిల్లా నాయకులు

మన సాక్షి గొంతుక /ఆగస్టు 13/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్ర గిరి ఆధ్వర్యంలో శంషాబాద్ సిపిఐ సీనియర్ నాయకులు, యాదయ్య , ప్రభు,శంషాబాద్ లోని గణేష్ గుప్తా నివాసంలో ఆయనను కలుసుకుని శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ముందు మరెన్నో జరుపుకోవాలని మరి నీ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలతో యువతకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.

## బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం...

లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ మన సాక్షి గొంతుక న్యూస్/హైదరాబాద్:



లాయర్స్ ఫోరం రం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,చౌటుప్పల్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన భారతదేశానికి ప్రక్కనే ఉన్న బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల ఉద్యమం నెపంతో అనేక మందిని హింసలకు గురి చేస్తూ చంపటం అనేది చాలా దుర్మార్గం అన్నారు.అందులో ముఖ్యంగా హిందువులను టార్గెట్ చేస్తూ మహిళలను మానభంగాలు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న వ్యక్తులందరి పైన చర్యలు తీసుకోవాలని మా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.హిందువులపై జరుగుతున్నటువంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లాయర్స్ పోరం అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్,భీమ్ రావు మహేష్,హనుమంతు పటేల్,మల్లేష్ యాదవ్,సాయిబాబా,న్యాయవాదులు పాల్గొన్నారు.

# రైతుల పంటల కోసం నీటిని వదలండి

రిజర్వాయర్ లపై మంత్రుల పర్యవేక్షణ శూన్యం మీడియా సమావేశంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య
మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



రైతుల పంటల కోసం నీటిని వదలండి,రిజర్వాయర్ లు అన్నీ ఎండిపోతున్నాయి రైతులు నీళ్ళు అడుగుడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు.జనగామ ఉద్యమ కేసులో భాగంగా జనగామ కోర్టుకు హాజరైన అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సంధర్బంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ అవసరాలకు నీళ్ళు వదలకుండా దేవాదుల ప్రాంతం వాటర్ విడుదలకాకుండ ...ఆంధ్ర ముఖ్యమంత్రి నీళ్ళు దోచుకొని పోతే ఈ ప్రభుత్వానికి సోయిలేదా...అని ప్రశ్నించారు.మంత్రులు పర్యవేక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం లేదన్నారు.రిజర్వాయర్ లపై మంత్రుల పర్యవేక్షణ శూన్యం అని ఎద్దేవా చేశారు.జనగామ జిల్లా లో వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటిపోయాయని,కుంటలు,చెరువులను వాటిని నీటితో ఎందుకు నింపడం లేదని ప్రశ్నించారు.నీళ్ళు ఫేస్ -1లో పంపు ఒక్కసారి వదిలితే సరిపోతుందా పంటలు ఎండిపోతున్నాయి అని రైతులు మొర్రో అని మొత్తుకున్నా కదలని ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.మేడిగడ్డ 3వెలు కోట్ల రూపాయలు పెట్టు బడిపెట్టి 3పిల్లర్లు పోతే హంగామా చేస్తిరి.. వ్యవస్థ లో లోపాలు ఉంటాయి... లక్షకోట్లు తిన్నారని అనడం అతిశయోక్తి కాదా ఆరోపణలు చేయడం వరకే ఉన్నారు.కమీషన్ ముందు ఎందుకు చెప్పరు ఎందుకంటే వారి వద్ద ఆధారాలు లేవు.. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పన్నుతున్న కుట్రలు అని ఎద్దేవచేశారు ..కోదండరాం వస్తాడు అయనా ఏదో చెప్తాడు ఎటు పోతుంది వ్యవస్థ,బడ్జెట్ కేటాయింపులు సమవేశం లో కామెంట్స్ సమావేశం పెడ్తారు..గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు కంటిన్యూ ఎందుకు చెయ్యరు అవి ఆపి ఇంకో ఏదో పెడతారు.సమగ్ర కుటుంభ సర్వే చేసిన ఘనత కేసీఆర్ ది..అది మరచి ఇప్పుడు కులఘనన చేస్త అనడం విడ్డూరంగా ఉందన్నారు.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...గోదావరి నీళ్ళు సంద్రములోకి పోతుంటే మనసు కలతచేందుతున్నది అంటూ బాధను వ్యక్తం చేశారు.జనగామ రిజర్వాయర్ లు ఎండిపోతున్నాయి.వెంటనే ప్రభుత్వం ఎండిపోతున్న రిజర్వాయర్ లను నింపాలని కోరారు.ప్రాజెక్ట్ విషయములో తిమ్మిని బమ్మిచేస్తూ కాలంగడుపుతున్న ప్రభుత్వం,ప్రజల పక్షాన రైతుల పక్షాన నీళ్ళు నింపాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.

జనగామ కి నూతనంగా విచ్చేసిన సీఐ దామోదర్ రెడ్డి ని బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించడం జరిగింది.మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్,జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్ గౌడ్,జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి సరికొండ విజయ్ భాస్కర్ రెడ్డి,యువ మోర్చా నాయకులు ఈర్ల నవీన్,మండల కార్యదర్శి మాలోత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



# పద్మశాలీలు ఐక్యతను చాటాలి...

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి...
ఈనెల 18న రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక....
తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు నేత....
మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:



పద్మశాలీలు చేనేత కార్మికులు తమ సమస్యల సాధన తో పాటు అభివృద్ధి చేసుకునేందుకు ఐక్యతను చాటాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు,మాజీ ఎంపీపీ వేముల బాలరాజు నేత,జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత పిలుపునిచ్చారు.మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఈ నెల 18న జరిగే రాష్ట్ర కమిటీ ఎన్నికల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం మండల అధ్యక్షులు కరిమికొండ వెంకటేశ్వర్లు నేత అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు నేత,చింతకింది కృష్ణమూర్తి నేత మాట్లాడుతూ పద్మశాలి సంక్షేమ కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు.పద్మశాలీలు రాజకీయంగా ఎదిగినప్పుడే అభ్యున్నతి సాధ్యమని పద్మశాలి ఐక్యతను చాటేందుకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఏర్పడిందని వారు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం 33 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు.అదేవిధంగా చేనేత రుణమాఫీ కోసం 65 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా పోరాడుదామని వారు తెలిపారు.ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల్లో సుమారు 50 వేల మంది చేనేత కార్మికులు పద్మశాలి బాంధవులు పాల్గొంటున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిమికొండ వెంకటేశ్వర్లు నేత,జనగామ పట్టణ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్ నేత,జిల్లా నాయకులు గుండ కృష్ణమూర్తి నేత,మచ్చ బాల నరసయ్య నేత,సత్యనారాయణ నేత తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర

**మన దేశంలో ఉండి పరాయి దేశానికి పొగిడే**

**వారిని తరిమి కొట్టాలి**

**సెవెళ్ళ మహేందర్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం సందర్భంగా 5000మంది తో భారీ తిరంగా యాత్ర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సాలార్జంగ్ మ్యూజియం నుండి ప్రారంభమై చార్మినార్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ బీజేపీ సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర జీ, బీజేవైఎం ప్రభారీ కాసం వెంకటేష్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు గారు, బీజేవైఎం జాతీయ నాయకులు పి . ఎం . సాయిప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ. మహేందర్, కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూనరేంద్ర మోదీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రం లో తిరంగా యాత్ర నిర్వహించి మంగళవారం రాష్ట్ర స్థాయి లో చార్మినార్ వద్ద భారీ యాత్ర నిర్వహించడం జరిగింది అని పేర్కొన్నారు. యువత దేశ భక్తి కలిగి ఉండాలి అనీ దేశానికి వ్యతిరేకంగా ఉన్నవారిని మన దేశంలో ఉండి పరాయి దేశానికి పొగిడే వారిని తరిమి కొట్టాలి అని పేర్కొనడం జరిగింది. హైద్దరాబాద్ లో ఉంటూ పాలస్తీన జిందాబాద్, పాకిస్తాన్ జిందాబాద్, చైనా జిందాబాద్ అన్న వ్యక్తులను దేశ ద్రోహులుగా గుర్తించి ఈదేశం లో ని రాజ్యాంగబద్ధ పదవులపై అనర్హత వేటు వేయాలని అని బీజేవైఎం పిలుపునిచ్చింది. బీజేవైఎం కార్యకర్త హారఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కఇంటిపై జెండా ఎగురవేయాలి, తిరంగా యాత్రలు నిర్వహించాలి అని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సామల పవన్ రెడ్డి, గణేష్, సురేష్, ఉప అధ్యక్షులు మహేష్, తరుణ్, చితరంజన్, రాజశేఖర్ శర్మ, కోశాధికారి యోగిరాజ్ , కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, సుధీంద్ర శర్మ, ఆదిత్య, అరవింద్,సంతోష్, శ్రీనాథ్, కోమలి నాయకక్, అనిత, ప్రియాంక, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్, నితిన్, యాదిష్, పవన్, ప్రవీణ్, భారీ సంఖ్యలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు ప్రజలు.





# సమయపాలన పాటించని ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన ఉద్యోగుల పైన చర్యలు తీసుకోవాలి

మన సాక్షి గొంతుక, ఆగస్టు 13. (చెన్నూర్)



చెన్నూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా వారికి ఇష్టం వచ్చినట్లుగా దూర ప్రాంతాల నుండి రాకపోకలు కొనసాగిస్తున్నారు అదేవిధంగా వారు పాఠశాలకు వచ్చిన తర్వాత విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పకుండా ఫోన్ల ద్వారా వారి యొక్క సొంత వ్యాపారాలు చేసుకుంటున్నారు ఇలాంటి ఉపాధ్యాయుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ డిమాండ్ చేశారు.లేనియెడల ఆయా సమయపాలన పాటించని పాఠశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా జన్మదిన వేడుకలలో పాల్గొని .

శుభాకాంక్షలు తెలియజేసిన లిమ్స్ హాస్పిటల్ ఎండీ రాంరాజ్
మన సాక్షి గొంతుక /ఆగస్టు 13/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. లీమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్, డాక్టర్ నిషిత్ రెడ్డి ఆధ్వర్యంలొ శంషాబాద్ లోని గణేష్ గుప్తా నివాసంలో ఆయనను కలుసుకుని శాలువా గజమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ముందు మరెన్నో జరుపుకోవాలని మరి నీ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలతో యువతకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు.

# ఆదివాసీలు అంటే ప్రభుత్వాలకు అలుసా

- ఆదివాసీలకు ఈ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ఆదివాసీల బాగోగులు ఈ ప్రభుత్వాలకు పట్టవా
- జిల్లాలో 40 శాతం కు పైగా ఉన్న ఆదివాసి గ్రామాలను ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించాలి
- ఆదివాసిగూడలో రోడ్డు కరెంటు విద్యా వైద్యం సదుపాయాలు కల్పించాలి
- అటవీ హక్కు పత్రాలు ఉన్న భూములకు పంట పెట్టుబడి సహాయం అందించాలి
- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం



**మన సాక్షి గొంతుక, ఆగస్టు 13. (చెన్నూరు)**

ఆదివాసీలకు ఇచ్చిన హామీలను మరచి, ఆదివాసీలను ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని కోటపల్లి మండలం సూపాక గ్రామంలో గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడు తలండి ముత్తయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్మ పున్నం ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆదివాసుల పట్ల చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. ఆదివాసి చట్టాలను కాలరాస్తూ ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నాయనీ అన్నారు. అటవీ సంరక్షణ చట్టం పేరుతో అడవులన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే కుట్ర ఈ బీజేపీ ప్రభుత్వం చేస్తుందని వాపోయారు. ఈ జిల్లాలో అనేక గ్రామాలు 40% కంటే పైగా ఉన్న గ్రామాలను ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించవలసి ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వాలు గుర్తించడం లేదు ఎందుకని అంటే ఆ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయవలసి వస్తుంది అనే దురాలోచనతో ఈ ప్రభుత్వాలు చేయడం లేదని, కొంతమంది తోడు సాగుదారులు అర్హత కలిగి ఉన్నప్పటికీ ఇవ్వడం లేదు మరియు ఇచ్చిన హక్కు పత్రాలకు పంట పెట్టబడి సహాయం ఇవ్వడం లేదని, అందువలన కొందరు సాగుదారులందరూ ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని, అటవీశాఖ అధికారులు పోడు సాగుదారుల పైన దాడులు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని, వారు వేసుకున్న పంటలను దోషం చేయడం మరియు పంట చేయని చెట్టు వేసిన కంచెలను తొలగించడం చేస్తున్నారని, ఆదివాసి పోడు సాగుదారులపైన ఇంత జరుగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు ఎక్కడ కూడా నోరు మెదపకపోవడాన్ని ఆదివాసుల పైన ఎలాంటి ప్రేమ ఉందో అర్థం అవుతుందని అన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వాలు సవితి ప్రేమ మానుకోవాలని, ఆదివాసి గూడేలలో రోడ్డు సౌకర్యం మరియు మురికినీటి కాలువలు లేక కాలనీలన్నీ దుర్గతి పాలవుతున్నాయని అన్నారు. ఇప్పటికీ కొన్ని గిరిజన కాలనీలలో సరైన కరెంటు సదుపాయం కూడా లేక చీకటి బ్రతుకులు వెలదీస్తున్నారని అన్నారు, ఆదివాసులకు సరైన విద్య కూడా అందరం లేదని, వైద్య సదుపాయం అందక అర్థంతరంగా చనిపోతున్న ఈ ప్రభుత్వాలలో చలనం రాకపోవడం సిగ్గుచేటు అని ఆయన అన్నారుమ్ ఇకనైనా ఈ ప్రభుత్వాలు తమ వైఖరి మార్చుకొని ఆదివాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మరియు ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదివాసి కాలనీలలో తాగునీరు రోడ్డు మురికినీటి కాలువలో నిర్మించి సస్య శ్యామలం చేయాలని పున్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనిచో ఆదివాసీలు పోరుబాట పట్టవలసి వస్తుందని పున్నం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం సూపక గ్రామ అధ్యక్ష కార్యదర్శులు తలండి మల్లేష్, తలండి రాజేష్, మాజీ ఎంపిటిసి మారిశెట్టి తిరుపతి, ఆదివాసీ నాయకులు కొర్తే సమ్మయ్య, తలండి సంపత్, లోడిపే పుష్ప, తలండి మాయక్క, తలండి మల్లక్క, బానక్క, తలండి స్వప్న, అలాంటి మంగ, తలండి మల్లేష్, తలండి పున్నం, తలండి సమ్మయ్య, మల్లయ్య, తలండి హనుమయ్య, సోయం సడవలి, మహేష్, మాజీ వార్డ్ సభ్యులు అంగ మల్లన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.